**12. క్రీస్తు నామమున ప్రార్థన చేయవలెను.** “మీరు నా నామమును దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పరచుటకై దానిని చేయుదును” (యోహా 14:13).

**13. క్రీస్తు నామమును దూషించకూడదు,** “మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును దూషించువారు వీరేగదా?” (యాకోబు 2:7).

**14. పాపక్షమాపణ క్రీస్తు నామమున దొరకును.** “చిన్నపిల్లలారా, ఆయన నామమున బట్టి మీ పాపములు క్షమించబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను” (1యోహా 2:1).

**15. ఆయన నామమున కృషి చేయవలెను.** “నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి ఆలయులేదనియు నేనెరుగుదును” (ప్రకటన :3).

**16. క్రీస్తు నామము ద్వారా నిత్య జీవము కలుగును.** “యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్ము నట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను” (యోహా 20:31).

ఇప్పుడు క్రీస్తు నామము ఎంత ప్రాముఖ్యమైనదో నీవు తప్పక గ్రహించి యుందువు. అది నిజమయిన యెడల నీవు, నేను వ్యక్తిగతము గాను, సంఘము గాను, క్రీస్తునామమును ధరించుట అత్యవసరమని నీవు గ్రహింపగలవు. నేను క్రీస్తు సంఘ సభ్యుడను గనుక క్రైస్తవుడను మాత్రమే. నీ సంగతి ఏమి? నీవు బైబిలు నందు చదువగల సంఘసభ్యుడవా? నీవు క్రైస్తవుడవా లేని యెడల ఈనాడే అట్లగుము.

**-జె.సి. ఛోట్**

**సత్యవాక్కును మీ బంధువులకు, మిత్రులకు పరిచయం చేయండి**



# పేరులో ఏమున్నది?

## ( What is in a Name ? )

బ్యాంకులో చెక్కులు మార్చు నపుడు పత్రములు వ్రాయునప్పుడు ఆస్తుల విషయములోను, పేరుకు చాల ప్రాముఖ్యతవున్నది గదా? ఆత్మీయ విషయములలో గూడా పేరునకు చాలా ప్రాముఖ్యత యున్నది. దేవుని బిడ్డలందరును, క్రీస్తుపేరట నామకరణ చేయబడ్డారు. (ఎఫెసీ 3:14-16) ఇది నిజవేకదా! అయిన యెడల మతశాఖల పేర్లను ధరించి, ఈ నామమునకు భేదములు పుట్టించుటేల? ఇది కేవలము మనుష్యుల కల్పన మాత్రమే. “క్రైస్తవుడు” అనునది మిక్కిలి శ్రేష్టమైన పేరుగా యాకోబు 2:7లో చెప్పుచున్నాడు. “క్రైస్తవుడు” అను పేరునకు ముందుగాని వెనుక గాని యితర పేర్లను చేర్పించుట చేయకూడనిపని. ఈనామములోనే మనకు రక్షణ (అపొ.కా.412). ఈ నామములోని మనము బాప్తీస్మము పొందితివి (అపొ.కా. 2:38). మొదటి శతాబ్ధములో శిష్యులు “క్రైస్తవుల”ని మాత్రమే పిలువబడిరి (అపొ.కా. 11:26). క్రైస్తవుడుగా మాత్రమే మనము బాధ అనుభవించు టకు అర్హులము (1 పేతురు 4:16). ఆయన నామము ధరించుటవలన క్రైస్తవులు తృణీకరింపబడుదురు (మత్తయి 10:22). మొదటి శతాబ్ధములో ఆయనను గౌరవించు టకై ఆయన నామమును శిష్యులు ధరించిన ఎడల, ఇప్పుడును అదే విధముగా మనము ఎందుకు గౌరవించలేము? మనుష్యుల పేర్లను ఎందుకు ధరించవలెను? మతసంస్థల పేర్లను ఎందుకు ధరించవలెను? ఇవన్నియు మనుష్యుల ఆలోచనలే, అట్టి పేర్లను క్రైస్తవులు ధరించుట ఆత్మీయముగా చాల అపాయకరమైన సంగతి “మీరెక్కడివారో మిమ్మును ఎరుగను (లూకా 13:27)” అని యేసుక్రీస్తు వారిచేత అనిపించు కొందుమా?

**బి. ఆనందరావు**
గుడిపూడి -6301403850